1961
మార్చి, 14

## పురుషోత్తమ్ లాల్ ధావన్

## వర్సెస్

## దేవన్ చమన్ లాల్ మరియు మరొకరు

## (కె.సుబ్బా రావు, రఘుబర్ దయాళ్ మరియు జె.ఆర్.ముధోల్ కర్, న్యాయమూర్తులు)

నిర్వాసితుని ఆస్తి — కస్టోడియన్ జనరల్ కు పునర్విచరణ దరఖాస్తు సమర్పించుటకు కాల పరిమితి – పునర్విచారణ యందు కేటాయింపులను రద్దు చేయుటకు కస్టోడియన్ జనరల్ కు గల అధికారములు – నిర్వాసితుల యొక్క ఆస్తి నిర్వహణ చట్టము , 1950 (31/1950) సెక్షన్స్ 27 , 56– నిర్వాసితుల ఆస్తి నిర్వహణకు (కేంద్ర) నియమాలు, 1956, రూల్స్ 14, 31(5).

పశ్చిమ పాకిస్తాన్ నిర్వాసితులపై అప్పీలుదారు మరియు ప్రతివాదికి ఒకే గ్రామములో భూమి కేటాయింపబడింది. కొంతమంది అభ్యర్ధన మేరకు మొదటి కేటాయింపు రద్దు చేసి తిరిగి కేటాయించుట జరిగింది. అట్టి ఉత్తరువుతో వ్యధితుడైన ప్రతివాది సెప్టెంబరు 27 , 1950 నాడు ముందు జరిగిన కేటాయింపును తిరిగి పునరుద్ధరించమని కోరుతూ డిప్యూటీ కమీషనరు ముందు పునర్విచారణ దరఖాస్తును దాఖలు చేసినారు , మరియు ఇట్టి దరఖాస్తు మే 12 , 1951 నాడు కొట్టివేయబడినది. ఈ ఉత్తరువుపైన ప్రతివాది మరి ఒక పునర్విచారణ దరఖాస్తును అదనపు కస్టోడియన్ ముందు దాఖలు చేసినాడు మరియు అదనపు కస్టోడియన్ ఈ పునర్విచారణ దరఖాస్తును కూడా ఆగస్టు 25, 1953 నాడు కొట్టివేసినాడు. వెంటనే ప్రతివాది ఇంకొక పునర్విచారణ దరఖాస్తును అక్టోబర్ 30, 1952 నాడు కస్టోడియన్ జనరల్ గారి ముందు దాఖలు చేసినాడు. ఈ పునర్విచారణ దరఖాస్తుకు మాత్రమే కస్టోడియన్ గారిని కక్షిదారుగా చేర్చినాడు ; కానీ కస్టోడియన్ జనరల్ గారు ఆగస్టు 25 , 1953 నాడు అప్పీలుదారును కూడా కక్షిదారుగా చేర్చినాడు. అందరిని విచారించిన అనంతరం, కస్టోడియన్ జనరల్ గారు సెప్టెంబరు 29 , 1954 నాడు అప్పీలుదారుకు అనుకూలముగా, పూర్వపు కేటాయింపునందు కొంత భాగము రద్దు పరచినాడు. ఇప్పుడు అప్పీలుదారు వాదన ఏమంటే (i) కస్టో డియన్ జనరల్ గారికి సమర్పించిన పునర్విచారణ దరఖాస్తు కాలాతీతమైనది మరియు ( ii) కస్టోడియన్ జనరల్ గారికి కేటాయింపులు రద్దు చేసే అధికారము లేదు.

తీర్పు

పునర్విచారణ దరఖాస్తు కాలాతీతము కాలేదు. రూల్ 31(5) కస్టోడియన్ జనరల్ గారికి సవాలు చేసిన ఆదేశము యొక్క తేదీనుండి అరవై రోజుల లోపు పునర్విచారణ దరఖాస్తు దాఖలు చేయుటకు వీలు కల్పిసుంది. ఈ నిబంధన మార్గదర్శనకు మాత్రమే కానీ , పరిమితిని సూచించునది కాదు; మరియు కస్టోడియన్ జనరల్ గారు తన యొక్క విచక్షణాదికారాన్ని వినియోగించి అట్టి పునర్విచారణ దరఖాస్తును అరవై రోజుల తరువాత స్వీకరించవచ్చును. ప్రస్తుత దావా యందు పునర్విచారణ దరఖాస్తు పరిమితి సమయము లోపుననే నివేదించబడింది ; కానీ అప్పీలుదారును కక్షిదారునిగా అరువది దినముల దాటిన అనంతరం చేర్చబడినది. అంత మాత్రము చేత కస్టోడియన్ జనరల్ పునర్విచారణ దరఖాస్తును వక్రంగా గాని అనుచితంగా గాని స్వీకరించినాడని అనరాదు.

కస్టోడియన్ జనరల్ గారికి డిసెంబరు , 2 , 1949 నాడు చేసిన కేటాయింపులను రద్దు చేసే అధికారము కలదు. నియమము 14(6) ప్రకారము , జులై 22 , 1949 తరువాత కొన్ని ప్రత్యేక సందర్భంలో తప్ప కస్టోడియన్ అట్టి కేటాయింపులను రద్దుపరుచజాలడు. కానీ రూల్ 14(6) యొక్క ఉప నిబంధన ; తనకు నిర్వాసితుల ఆస్తి చట్టము , 1950 ప్రకారము కలుగజేయబడిన అధికారముల ప్రకారం కస్టోడియన్ జనరల్ , జులై 22 , 1952 తదనంతరము చేసిన కేటాయింపులను కూడా రద్దు చేయుటకు అధికారము కలిగి యున్నాడు.

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి: సివిల్ అపీల్ నేమ్.754/1957.

ఉప కస్టో డియన్ జనరల్ గారు , నిర్వాసితుల ఆస్తికి సంబంధించిన పునర్విచారణ దరఖాస్తు నెంబరు 321 R/ADCG/5 నందు సెప్టెంబరు 29 , 1954 నాడు ప్రకటించిన తీర్పును సవాలు చేస్తూ, ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు నివేదించబడింది.

అప్పీలుదారు తరపున: అచ్రు రామ్ మరియు కె.ఎల్.మెహ తా

1వ ప్రతివాది తరపున: బిషన్ నారాయణ్ , టి.ఎన్.సేథీ, ఎ.ఎన్. అరోరా మరియు కె.ఆర్. చౌధరి

కోర్టు యొక్క తీర్పు మార్చి 14 , 1961 నాడు న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు చేత ప్రకటించబడింది.

ఈ అప్పీలు ప్రత్యేక అనుమతి ద్వారా సెప్టెంబర్ 29 , 1954 నాడు అదనపు ఉప కస్టో డియన్ జనరల్, నిర్వాసితుల ఆస్తులు , న్యూ ఢిల్లీ ; ఆగసు 25 , 1952 నాడు అదనపు కస్టోడియన్ పట్టణ ప్రాంతము , జలంధర్ , ఉప కమీషనరు , అంబాల మే 12 , 1951 ఉతర్వును ధ్రువపరుస్తూ ప్రకటించిన, ఉత్తరువును, రద్దు చేయబడిన ఉత్తరువును సవాలు చేస్తూ నివేదింపబడింది.

ఈ అప్పీలుదారు , మన అనుకూలత కొరకు ధావన్ సమూహము అని పిలువబడే నిర్వివాసితుల సమూహానికి చెందినవాడు. మొదటి ప్రతివాది అయిన దివాన్ చమన్ లాల్ , పశ్చిమ పాకిస్తాన్ నుండి వచ్చిన నిర్వాసితుడు , విస్తారమైన ఆస్తులు కలిగి ఉన్నారు. సెప్టెంబరు 1 , 1949 నాడు, తాను పాకిస్తాన్ వదిలిన భూములకు బదులుగా అతనికి ఖార్ వాన్ గ్రామము , జగాద్రి తహసీల్, అంబాలా జిల్లాయందు 152.9 ఎకరాల భూమిని కేటాయించుట జరిగింది. అప్పీలుదారు మరియి అతని సమూహము కూడా పశ్చిమ పాకిస్తాన్ నందు విస్తారమైన ఆస్తులు కలిగి ఉన్నారు. వారి లోని ఒక్కొక్క సమూహం , ఈ సమూహము లోని ఒక్కొక్కరు వేర్వేరుగా , వేరువేరు కొలతలు గల భూములను ఒకే గ్రామమునందు కేటాయించబడినారు. భూమిని కేటాయించిన వారు తమ భాగాన్ని స్వాధీనము చేసుకొనే ముందే హరిచంద్ మరియు ఖిల్లారామ్ అను ఇద్దరు వ్యక్తులు , ఆ గ్రామమునందలి భూమి సరియైన శ్రేష్టత కలిగినది కాదని , మరియు ఖండాలుగా భూమిని కేటాయించుట న్యాయబద్ధంగా లేదని , అందువలన అట్టి భూమిని తిరిగి కేటాయించాలని కోరుతూ నవంబరు 14, 1949 మరియు నవంబరు 11, 1949 న దరఖాస్తులు చేసినారు. దానిపై అదనపు ఉప కమీషనరు గారు , అంబాలా భూమిని నాలుగు భాగాలుగా విడదీయమని సిఫారసు చేసినారు , ఇట్టి సిఫారసును డైరెక్టరు జనరల్ , పట్టణ పునరావాసము డిసెంబరు 2 , 1949 నాడు ఆమోదించినాడు. తరువాత ఆ గ్రామము నాలుగు ఖండాలుగా విడదీయబడి తిరిగి కేటాయించబడింది. ఈ కేటాయింపు వల్ల తను, తన మొత్తము కేటాయింపు కార్ వన్ అనే ఒకే గ్రామములోనే పొందలేక పోయినారు. కానీ వివిధములైన ఖండాలుగా భూమిని వేరు వేరు గ్రామాలలో పొందినారు. ఈ ఉత్తరువుతో బాధితుడైన మొదటి ప్రతివాది , తనకు సెప్టెంబర్ 1 , 1949 నాడు జరిగిన మొదటి కేటాయింపును తిరిగి ఇవ్వవలసినదిగా కోరుతూ ఉప కమీషనరు , అంబాలా ముందు సెప్టెంబరు 27 , 1950 నాడు పునర్విచారణ దరఖాస్తును దాఖలు చేసినాడు. మే12 , 1951 నాడు ఉప కమీషనరు , అంబాలా అట్టి దరఖాస్తును త్రోసిపుచ్చినాడు. అట్టి ఉత్తరువుపై, మొదటి ప్రతివాది అదనపు కస్టోడియన్ ముందు పునర్విచారణ దరఖాస్తు చేయుటకు ప్రాధాన్యత ఇచ్చినాడు. అదనపు కస్టోడియన్ అట్టి పునర్విచారణ దరఖాస్తును ఆగస్టు 25 , 1952 నాడు కొట్టివేసినాడు. అట్టి కొట్టివేత

ఉత్తరువుకు వ్యధితుడైన మొదటి ప్రతివాది అక్టోబర్ , 30, 1952 నాడు కస్టోడియన్ జనరల్ ముందు మరియొక పునర్విచారణ దరఖాస్తును సమర్పించినారు. ఇట్టి పునర్విచారణ దరఖాస్తుకు మాత్రమే కస్టోడియన్ ను కక్షిదారుగా చేర్చినారు ; కానీ , తదుపరి అప్పీలుదారు మరియు గ్రూపునందలి ఇతర సభ్యులు కూడా , ఉప కస్టోడియన్ జనరల్ గారి ఆగస్టు 25 , 1953 నాటి ఉత్తరువుల ద్వారా కక్షిదారులుగా చేర్చబడ్డారు. తదుపరి వారందరికి నోటీసులు జారీచేయబడ్డాయి. అప్పీలుదారు మరియు ఇతరులు కక్షిదారులుగా చేర్చబడిన అనంతరము వివిధ రకములైన వాదనలు లేవనెత్తినారు. ఉప కస్టో డియన్ జనరల్ ధావన్ సమూహానికి ఎక్కువ కేటాయించిన భూమిని రద్దు చేస్తూ, అట్లు రద్దు పరచుట ద్వారా సేకరించిన భూమిని ఒక్కటిగా సమీకరించి , అట్టి భూమిని మొదటి ప్రతివాదికి కార్వాన్ గ్రామమునందు కేటాయించవలసినదిగా ఆదేశించినారు. అతడు దాని గురించిన ఫలితంగా తదుపరి ఏర్పడే సూచనలు కూడా జారీ చేసినాడు, అట్టి ఉత్తరువుకు వ్యతిరేకంగా, ధావన్ సమూహానికి చెందిన పురుషోత్తమ్ లాల్ ధావన్ ఈ అప్పీలును దాఖలు చేసినాడు.

అప్పీలుదారు న్యాయవాది మాముందు ఈ క్రింది వాదనాంశాలను లేవనెత్తినాడు. ( i) ఉప కస్టోడియన్ జనరల్ గారికి నివేదించిన పునర్విచారణ దరఖాస్తు కాలాతీతమైనదని ; (2) ఆ తేదీలో అప్పీలుదారుకు చేయబడిన కేటాయింపు రద్దు చేయబడినాడు. ఉప కస్టోడియన్ జనరల్ కు అట్టి కేటాయింపును రద్దు చేసే అధికారము లేదని.

ఇట్టి వాదనను హర్షించుటకు దానికి సంబంధించిన తేదీలను ప్రస్తావించవలసి ఉంది. అదనపు కస్టోడియన్ గారు ఆగస్టు 25 , 1952 , తమ ఉత్తరువును జారీ చేసినారు. అట్టి ఉత్తరువు గురించి మొదటి ప్రతివాదికి సెప్టెంబరు 11 , 1952 నాడు తెలియచేయబడింది. పునర్విచారణ దరఖాస్తు అక్టోబరు 10 , 1952 నాడు దాఖలు చేయబడింది. పునర్విచారణ దరఖాస్తు నివేదించిన నాడే ఉప కస్టోడియన్ కక్షిదారుగా చేర్చబడ్డాడు ; కానీ తదుపరి అక్టోబరు , 1953 నాడు పునర్విచారణ దరఖాస్తునందు ధావన్ సమూహము కక్షిదారులుగా చేర్చబడ్డారు. కానీ పునర్విచారణ దరఖాస్తు పైన పేర్కొన వ్యక్తులకు వ్యతిరేకముగా దాఖలు చేయుటయందు జరిగిన జాప్యాన్ని క్షమించుటకు ఎట్టి దరఖాస్తు దాఖలు చేయబడలేదు. ఉప కస్టోడియన్ జనరల్ ఎదుట ధావన్ సమూహానికి వ్యతిరేకముగా నివేదించబడిన పునర్విచారణ దరఖాస్తు కాలాతీతమైనదని వాదించినారు. కానీ ఉప కస్టోడియన్ జనరల్ అట్టి వాదనను త్రోసిపుచ్చి, అట్టి దరఖాస్తును దాని యొక్క శ్రేష్టతపై పరిష్కరించినారు.

ఇప్పుడు పరిశీలనలో ఉన్న మొదటి ప్రశ్న ఏమంటే , ధావన్ సమూహానికి సంబంధించినంతవరకు పునర్విచారణ దరఖాస్తు పరిమితి కారణంగా నిరోధించబడిందా ? కస్టోడియన్ జనరల్ గారి పునర్విచారణ అధికారాన్ని నియంత్రించే కొన్ని సహేతుకమైన నిబంధనలను గూర్చి మనము గమనిద్దాము. చట్టము లోని 27 సెక్షను ఈ క్రింది విధంగా తెలియచేస్తున్నది. “కస్టోడియన్ జనరల్ ఏ సమయము నందైనా తనంతతాను గాని ; తనకు ఎవరైనా ఈ విషయం గురించి దరఖాస్తు చేసినప్పుడు గాని, ఏ కస్టోడియన్ వద్దనుండి యైనా, ఏదైనా కస్టోడియన్ జారీ చేసిన ఉత్తర్వును గూర్చి , దాని యొక్క చట్టబద్ధతను గూర్చిన దస్త్రాలను తెప్పించి , దాని గురించి సంతృప్తి చెందుటకు, దానియొక్క శ్రేష్ఠత మరియు చట్ట బద్ధతను గూర్చి సంతృప్తి చెందుటకై, తను దాని గురించి సముచితంగా తగిన ఉత్తరువును జారీ చేయవచ్చును. ఈ సెక్షను యొక్క నిబంధన ప్రకారము , మరియు దానికి సంబంధించిన ఉప నిబంధన ప్రకారము కస్టోడియన్ జనరలు గారు ఏ వ్యక్తికిగాని , అతనికి సహేతుకమైన అవకాశము యిచ్చి , అతనిది వినకుండా , అతనికి ప్రతికూలంగా ఎలాంటి ఉత్తరువులు జారీ చేయరాదు. కేంద్ర ప్రభుత్వము , ఈ చట్టము నందలి 56 వ సెక్షను ప్రకారము తన యందు దాఖలు చేయబడిన అధికారములను మిగతావి అనుసరించి , ఈ క్రింద నియమాలను రూపొందించింది.

రూల్ 31(5) ప్రకారము “కస్టోడియన్ జనరల్ గారికి , ఏ పునర్విచారణ దరఖాస్తునైనా , ఏ ఉత్తరువు యొక్క పునర్విచారణ కోరుతున్నారో , అట్టి ఉత్తర్వు జారీ చేసిన తేదీనుండి సాధారణంగా అరవై దినములలోపు , అట్టి దరఖాస్తును నివేదించాలి. అట్టి దరఖాస్తును వ్యక్తిగతంగా కానీ , ఒక న్యాయవాది ద్వారా కానీ , గుర్తింపు పొందిన ప్రతినిధి ద్వారాగాని , రిజిస్టరు తపాలా ద్వారా కానీ పంపించాలి. అట్టి దరఖాస్తును పునర్విచారణ అధికారి సడలించిన సందర్భాలలో తప్ప , మిగతా అన్నీ వేళలా, అట్టి దరఖాస్తుతో పాటు పునర్విచారణ చేయవలసిన ఉత్తరువు యొక్క ప్రతియొక్క అసలు ప్రతి, మరియు పునర్విచారణ చేయవలసిన ఉత్తరువు యొక్క ప్రతిని జత చేయాలి.

పైన పేర్కొన్న నియమాలకు విరుద్ధంగా , అప్పీళ్లను గురించి వ్యవహరించే 31(1) వ నియమము ఈ క్రింది విధంగా చెప్పుతుంది.

“ఈ చట్టము ప్రకారము కస్టోడియన్ గారికి నివేదించవలసిన అన్నీ అప్పీళ్లు ముప్పై దినములలోపు; మరియు కస్టోడియన్ జనరల్ గారికి అప్పీళ్లు అరవై దినములలోపు అట్టి ఉత్తర్వును జారీ చేసిన తేదీ నుండి దాఖలు చేయాలి.”

చట్టము యొక్క 27 వ సెక్షను కస్టోడియన్ జనరల్ గారి పైన తనంత తాను గాని , ఎవరైనా దరఖాస్తు చేసినప్పుడు గాని, పునర్విచారణ జరిపే అధికారాన్ని, అమలు పరిచే అధికారాన్ని సంపూర్ణంగా దాఖలు పరిచింది. ఈ చర్య తాను ఎప్పుడైయ చేయవచ్చు. ఇందలి "ఏ సమయములోనైనా" అనే పదబంధము, కస్టోడియన్ జనరల్ గారి ఈ అధికారాన్ని ఏ సమయము యొక్క వాస్తవికత నియంత్రించజాలదని , కానీ ఇట్టి చర్య అట్టి అధికారము యొక్క చట్ట పరిధిలో మాత్రమే జరగాలని సూచిస్తుంది. చట్టమునందలి సెక్షన్ 56 ప్రకారము కేంద్ర ప్రభుత్వము అధికారములను దాఖలు పరిస్తే తప్ప , కస్టోడియన్ జనరల్ గారి అధికారాలను నియంత్రించుటకు , ఎలాంటి సమయాన్ని గురించిన నియమాలను విధించజాలదు. చట్టము యొక్క సెక్షను 56 ప్రకారము కేంద్ర ప్రభుత్వానికి అలాంటి అధికారము దాఖలు పరచబడినట్లుగా మాకు కనిపించదు. కాబట్టి అట్టి నియమము , కస్టోడియన్ జనరల్ గారిపై సెక్షన్ 27 చట్ట ప్రకారము దాఖలు చేయబడ్డ అధికారానికి అనుగుణంగా మాత్రమే అనుసరించబడాలి. కస్టోడియన్ జనరల్ గారు తనంత తానుగా పునర్విచారణ అధికారాన్ని అమలు పరచుటకు, సెక్షన్ 31(5) ప్రకారము ఎట్టి సమయము యొక్క పరిమితిని నిర్ణయించడానికి ఇదియే తప్పక కారణమై ఉంటుంది. ఆయన ముందు పునర్విచారణ దరఖాస్తు సమర్పించుటకు కూడా సాధారణంగా అది అరవై రోజులలో దాఖలు చేయవలసి ఉంటుంది. "సాధారణంగా" అన్న ఈ పదము, అరవై రోజుల సమయము "సమయ కాల పరిమితి కాదని" , కానీ అది దరఖాస్తుదారుకు మరియు కస్టోడియన్ జనరల్ గారికి ఒక మార్గదర్శకత్వము మాత్రమేనని సూచిస్తుంది. ఇది కస్టోడియన్ జనరల్ గారు పునర్విచారణ దరఖాస్తు అరవై రోజుల తదుపరి స్వీకరించుట గురించి ఆయన విచక్షణాధికారానికి లోబడి మాత్రమే ఉంటుందని , కానీ పునర్విచారణ దరఖాస్తు స్వీకరించుటకు సహేతుకమైన సమయం మాత్రం ఆరవై దినాలని సూచిస్తుంది. సెక్షన్ 31 యొక్క ఉప నియమము (1) మరియు(5) లో ఉపయోగింపబడిన పదబంధముల మధ్య వ్యత్యాసము అదే నిర్ణయానికి దారి తీస్తుంది. ఇది అప్పీలును కస్టోడియన్ గారికి అప్పీలు దాఖలు చేయుటకు కాలపరిమితి ముప్పై రోజులుగా , మరియు అది కస్టోడియన్ జనరల్ గారికి అయినప్పుడు అరవై రోజులుగా సూచిస్తుంది. కానీ పునర్విచారణ విషయంలో అట్టి కఠిన నియమిత కాలాన్ని విధించలేదు. ఒకవేళ సెక్షన్ 31(5) నియమాన్ని ఆవిధంగా అనుసరించినట్లయిన , అవి సెక్షన్ 27 యొక్క నిబంధనలకు విరుద్ధంగా ఉండవు మరియు అట్టి సందర్భములందు అవి సమ్మతమైనవే, అప్పీలుదారు సూచించిన విధంగా, వాక్య నిర్మాణము, చట్టము శక్త్యాతీతమైనదిగా భావించవచ్చు. కానీ ఎపుడైతే ఒక చట్టములో ఒక విభాగము పునర్విచారణకు గల దరఖాస్తును స్వీకరించుటకు కాలపరిమితి లేదని తెలుపుతుంది; ఆ నియమము అట్టి దరఖాస్తు ఒక ప్రత్యేకమైన సమయము లోపల అట్టి దరఖాస్తును న

నివేదించవచ్చుని చెప్పజాలరు. పరిమిత చట్టం లోని సెక్షన్ 5 , సెక్షన్ 27 ప్రకారము నివేదించే పునర్విచారణ దరఖాస్తుకు వర్తించుననే వాదన యందు బలము లేదు. ఏదైనా ఒక అప్పీలు నివేదించుటకు ఒక కాలపరిమితి విధించినప్పుడు , అట్టి అప్పీలును నివేదించుటయందు జరిగిన జాప్యాన్ని సరియైన కారణములను సూచిస్తూ , అప్పీలును అట్టి జాప్యానికి జరిగిన కారణాన్ని , సరియైనదిగా న్యాయస్థానాన్ని సంతృప్తి పరుచగలిగినప్పుడు చట్టము న్యాయస్థానానికి పరిమితి దాటినప్పటికి కూడా , ఆ అప్పీలును అనుమతించుటకు అధికారాన్ని ఇస్తుంది. ఆ సూత్రము , కాలపరిమితిని నిర్దేశించని సెక్షన్ 27 ప్రకారం నివేదించిన పునర్విచారణ దరఖాస్తులకు వర్తింపచేయరాదు. అదే సమయము నందు , కస్టోడియన్ జనరల్ గారికి దాఖలు చేయబడిన అధికారములు సెక్షన్ 27 ను రూల్ 31(5) తో జతగా కలిపి చదివినప్పుడు , అట్టి అధికారములు విచక్షణ లేని విధంగా అమలు పరచరాదని స్పష్టము చేస్తుంది. ఇది న్యాయబద్ధమైన అధికారము అయినందువలన, అతడు ఈ విచక్షణ అధికారాన్ని సహేతుకంగా అమలు పరచాలి మరియు ఒక ప్రత్యేకమైన విషయములో అట్టి పునర్విచారణ దరఖాస్తు , రూల్ 31(5) లో చెప్పిన విధంగా అరవై దినముల తదుపరి నివేదించబడిన కారణాలను పరిశీలించుటకు ఆయనకు ఈ విచక్షణాధికారము , అధికారాన్ని కలుగుచేస్తుంది. ప్రస్తుత దావా యందు కస్టోడియన్ జనరల్ తన యొక్క అధికారాన్ని అనుచితంగాగాని వ్యతిరేకతతో గాని నిర్వహించిన ఛాయగా చెప్పలేము. ఈ పునర్విచారణ దరఖాస్తు సమయములోపలనే నివేదించబడింది. కస్టోడియన్ జనరల్ గారు, ఏదైనా ఉత్తరువు అప్పీలుదారులకు అనుకూలంగా జరిగిన పక్షములో , అది ధావన్ సమూహానికి నష్టాదాయకమవుతుందేమో అన్న ఆలోచనతో, ఒక తదుపరి దశ యందు కస్టోడియన్ జనరల్ గారు ధావన్ సమూహాన్ని కక్షిదారులుగా చేర్చుట సరియైనదని భావించినారు. చట్టమునందలి సెక్షన్ 27(1) యొక్క అనుబంధ ప్రకారము , వారికి సరియైన అవకాశాన్ని ఇచ్చి వారిని విన్న తరువాత, ఈ ఉత్తరువును జారీ చేయడమైనది. కాబట్టి, కస్టోడియన్ జనరల్ తన యొక్క అధికారాన్ని సరియైన రీతిలోనే వినియోగించినారు. ఇట్టి ఆక్షేపణ త్రోసిపుచ్చడమైనది.

కస్టోడియన్ జనరల్ కు జులై 22 , 1952 నాడు గాని , అంతకుముందు గానీ చేసిన కేటాయింపును రద్దు చేసే అధికారము లేదన్నది అపీలుదారు యొక్క న్యాయవాది రెండవ వాదన. ఇచ్చట మనము వాస్తవాలను గూర్చి క్లుప్తంగా సమీక్షణ చేసుకొందాము. మొదటి కేటాయింపు అప్పీలుదారు సమూహానికి మరియు మొదటి ప్రతివాదికి అనుకూలంగా సెప్టెంబర్ 1 , 1949 నాడు జారీ చేయబడింది. తిరిగి పునః కేటాయింపు డిసెంబర్ 2 , 1949 నాడు జరిగింది.ఈ

పునఃకేటాయింపు ఉప కస్టో డియన్ జనరల్ చే సెప్టెంబరు 29 , 1949 నాడు రద్దు చేయబడింది. ఉప కస్టోడియన్ జనరల్ , డిసెంబర్ 29 , 1949 నాడు అట్టి కేటాయింపును రద్దు చేయగలడా ? అన్నది ఇప్పటి ప్రశ్న. చట్ట ప్రకారము చేయబడిన సంబంధిత నియమ నిబంధనల ప్రకారము అట్టి ప్రశ్నను తీర్మానించవలసి ఉన్నది. చట్టము యొక్క అమలుకు ముందు గాని తర్వాత గాని , అమలు పరచిన రీతిలో దాని యొక్క సెక్షన్ 11 కస్టోడియన్ పై , అట్టి కేటాయింపు ముందు గాని ఆ తరువాత గాని జరిగినట్లయితే దానిని రద్దు చేయు అధికారము కలదు. రూల్ 14, ఏ కారణాలపై అట్టి కేటాయింపును రద్దు చేయవచ్చో , మరియు అట్టి రద్దు పరచుటకు అనుసరించవలసిన విధి విధానాలను తెలియచేస్తుంది. కస్టోడియన్ ఒక కేటాయింపును రద్దు పరచినా లేక కేటాయింపును రద్దు పరచుటకు తిరస్కరించినా కస్టోడియన్ జనరల్ చట్టము నందలి సెక్షన్ 27 ప్రకారము , ఒక వేళ అట్టి ఉత్తరువులు చట్ట ప్రకారము జరుగునట్లు తలంచినట్లయితే మరియు అది సరియైనదికాదని తలంచినా, అతను అట్టి ఉత్తరువును రద్దు పరచి , ఆ సందర్భానుసారంగా తనకు సరియైనది అని తోచిన ఉత్తరువును జారీ చేయవచ్చును. కానీ నియమము 14(6) , ఈ చట్ట ప్రకారము జరిపించిన కేటాయింపులకు సంబంధించినంతవరకు కస్టోడియన్ జనరల్ గారి అధికారాలను పరిమితం చేస్తుంది. ఇట్టి వాదన ఆ నిర్ణయం గూర్చి సంబంధించినంతవరకు ఆ నియమం యొక్క విషయాలను మన అనుకూలత కొరకు, దాని భాగాలను చదువుట మంచిది.

రూల్ 14(6): ఈ నియమము యొక్క భావన , ఏది ఏమయినప్పటికీ , పంజాబు రాష్ట్రమునందలి నిర్వాసితుల యొక్క ఆస్తుల యొక్క సంరక్షకుడు , పట్టణ ప్రాంతము నందు గల నిర్వాసితుల ఆస్తి యొక్క కేటాయింపును రద్దు చేయు అధికారాన్ని పాక్షిక శాశ్వత పద్ధతిపైగాని , అట్టి కేటాయింపు యొక్క నియమాలను మార్చుటకు గాని, ఏ క్రింద పేర్కొన బడిన సందర్భాలలో తప్ప, తన యందు దాఖలుపరుచబడిన అధికారాలను అమలుపరుచజాలదు...........”.

సంబంధించిన విషయాలను వ్యాఖ్యానించిన అనంతరము , ప్రస్తుతము మనకు వాటితో సంబంధము లేదు, అట్టి ఉప నియమము యొక్క ఈ క్రింద నిర్దేశించిన షరతును సూచిస్తుంది.

“ఈ చట్టము యొక్క సెక్షను 26 కానీ సెక్షన్ 27 ప్రకారము కానీ నియమిత సమయమునందు దాఖలు చేయబడిన పునర్విచారణ దరఖాస్తుకు , అట్టి దరఖాస్తు దిగువ తరగతి అధికారిచే 22 జులై 1952 నాడు కానీ , అంతకుముందు కానీ జారీ చేయబడిన ఉత్తరువుపై , చేయబడినప్పుడు , ఈ ఉప నియమమునందలి షరతులు వర్తించవు.”

కస్టోడియన్ పట్టణ నిర్వాసితుని ఆస్తిని కేటాయింపును రద్దు పరచుటకు గాని , పాక్షిక శాశ్వతంగా రద్దు పరచుటకుగాని , దాఖలు చేయబడిన , కొన్ని సందర్భాలలో తప్ప , ఈ నియమము ప్రకారము నిషేధింపబడింది. పాత ఉప నియమము బదులుగా , SRO 1290/1952 , జులై 22 , 1952 ప్రకారము ఈ నియమము ప్రత్యామ్నాయం చేయబడింది. ఉప నియమము లో పేర్కొనబడిన పరిస్థితులలో తప్ప , ఈ చట్ట ప్రకారము కేటాయింపులను రద్దుపరుచజాలడు. కానీ , ఒక వేళ పునర్విచారణ దరఖాస్తు , ఈ చట్టమునందు సెక్షన్ 26 కానీ సెక్షన్ 27 ప్రకారము దాఖలు చేయనట్లయితే ఈ ఉప నియమము నందలి రెండవ నిబంధన ఇట్టి నిషేధాన్ని ఎత్తివేస్తుంది. “సెక్షన్ 26” తరువాత లేక సెక్షన్ 27” అన్న పదాలు , “ఉప నియమములో ఆగస్టు 26 , 1953 నాడు చేర్చబడ్డాయి. అంటే ఈ ప్రస్తుత కేసులో కస్టోడియన్ జనరల్ గారి ఉత్తరువుకన్న ముందు అన్న మాట. చట్టము యొక్క సెక్షను 26 , అది అప్పుడు ఉన్నట్లుగా , కస్టోడియన్ పైన ; అదనపు కస్టోడియన్ పైన , అనుమతించబడిన ఉప కస్టోడియన్ పైన , అప్రధానులైన అధికారులయొక్క , ఉత్తరువులపై పునర్విచారణ చేయు అధికారాన్ని దాఖలు పరిచింది. మనము ఇంతకుముందే గుర్తించినట్లుగా , సెక్షన్ 27 ఇలాంటి పునర్విచారణ అధికారాన్ని కస్టోడియన్ జనరల్ పై దాఖలు పరుస్తుంది. ఈ నియమ నిబంధన రీత్యా , సెక్షన్ 27 ద్వారా జులై 27 , 1952 నాడు కానీ అంతకుముందుకానీ , అప్రధానులైన అధికారులు జారీ చేసి కేటాయింపు ఉత్తరువులు రద్దు చేసే అధికారము కస్టోడియన్ జనరల్ అమలు పరుస్తున్నాడు. అతనిపై విధించిన పరిమితి ఏమంటే , అట్టి అధికారాన్ని , విధించిన సమయంలో దాఖలు చేసిన పునర్విచారణ దరఖాస్తుల విషయములో వినియోగించాలి. చట్టము యొక్క 27 వ నిబంధన ప్రకారము , పునర్విచారణ కొరకు విధించిన సమయము ఎంత ? చట్టమునందు “విధించుట” అను పదము “చట్టమునందుగల నియమాల ప్రకారము “విధించిన విధముగా” అని నిర్వచించుట జరిగింది. 31(5) నియమము , సాధారణంగా కస్టోడియన్ జనరల్ గారికి పునర్విచారణ దరఖాస్తు , ఏ ఉత్తరువును పునర్విచారణ కొరకు దరఖాస్తు చేస్తున్నాము” అట్టి ఉత్తర్వు జారీ చేసిన తేదీనుండి అరవై దినముల లోపు దాఖలు చేయమని చెప్తుతుంది. మొదటి అంశాన్ని పరిశీలించునప్పుడు ఆ నియమము యొక్క పరిధిని విశదీకరిస్తూ , అట్టి నియమము మార్గదర్శకత్వము కొరకు మాత్రమేనని , చట్ట ప్రకారము పునర్విచారణ అరవై దినముల తదుపరి కూడా, కస్టోడియన్ జనరల్ , అది సరియైనదని భావించినప్పుడు దానిని స్వీకరించవచ్చును. పునర్విచారణ సందర్భములో , కస్టోడియన్ జనరల్ గారికి పునర్విచారణ అంటే , అది “అరవై రోజులు” అని సూచిస్తుంది కానీ , కస్టోడియన్ జనరల్ గారి విచక్షణ మేరకు , అది సరియైనదని భావించినప్పుడు అట్టి పునర్విచారణను స్వీకరించవచ్చును. ప్రస్తుత దావా యందు కేటాయింపు జులై ,

22, 1952 కన్నా ముందు జరిగినందున , కస్టోడియన్ జనరల్ తన యొక్క అధికార పరిధిలోనే అట్టి రద్దును కొనసాగించినారు.

ఈ దావాను ముగించుటకు ముందు , ప్రతివాది యొక్క న్యాయవాది లేవనెత్తిన మరియొక వాదన గూర్చి చర్చించుట అవసరమై ఉన్నది. ఇచట అప్పీలుదారుకు అనుకూలంగా కేటాయింపు జరుగనప్పుడు, 14వ నియమము యొక్క పొందుబాటును దాని యొక్క పరిధిని వినియోగించలేమన్నది ఆయన వాదన. ఉప కస్టో డియన్ జనరల్ గారి ఉత్తరువు, తేదీ సెప్టెంబరు 29, 1954 నందు గల, ఈ క్రింది పరిశీలనలు, ఆయన వాదనకు ఆధారమై ఉన్నది.

> "పిటిషన్ సరియైనదిగా నివేదించిన ప్రకారము , ధావన్ సమూహానికి , నిరూపించిన విధంగా అధిక మొత్తంగా జాగా కేటాయింపు జరుగలేదని , సరియైన అవకాశము నాచే కల్పించినప్పటికి వారిని "పర్చా కోరికను" గూర్చిన దస్త్రాలను , హాజరు పరచమని కోరినప్పటి వారు ఆ విధంగా చేయుటకు విఫలమైనారు. భూ హక్కుల అధికారి యొక్క నివేదికలు 7-8-1952 మరియు 11-8-1952 నందు , 147 మరియు 151 పేజీలందు చూపబడిన విధంగా, ధావన్ సమూహానికి కేటాయింపు జరిపినప్పటికి, వారియొక్క హక్కుల గురించి అన్వేషించినప్పటికీ , ఏ ఆధారము లభించలేదు. దస్త్రములందలి , శాఖాపరమైన 21-8-1952 నాటి నివేదిక యొక్క 129 వ పేజీనందు ధావన్ సమూహానికి ఎలాంటి కేటాయింపు జరుగలేదన్న విషయం విదితమవుతున్నది.

ఈ పరిశీలనలన్నియు అప్పీలుదారుకు ఎలాంటి కేటాయింపులు జరుగలేదన్న మాట వాస్తవం కాదని తెలుపుతున్నాయి. నిజానికి అప్పీలుదారుకు కేటాయింపులు జరుగలేదన్న విషయాన్ని మొత్తము దావాయందు ఎచ్చటకూడ ప్రశ్నింపబడలేదు. ఈ పరిస్థితులలో అప్పీలుదారుకు అనుకూలంగా కేటాయింపులు జరిగినాయన్న ఆధారంపై పరిష్కారము చేయవలసి ఉంది. కాబట్టి ఈ వాదన కూడా తిరస్కరింపబడింది.

మిగతా ఎలాంటి విషయాలు మాముందు లేవనెత్తబడలేదు. ఫలితంగా , ఈ అప్పీలు విఫలమైంది మరియు అదేరీతిగా ఇది కొట్టివేయబడింది.

అప్పీలు కొట్టివేయబడింది.